31వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

శుక్రవారం 30 జనవరి 2026 పేజీలు : 8

## అల్ఫోర్స్‌లో సమ్మక్క -సారక్క జాతర వేడుకలు



చురకలు ప్రతినిధి, జగిత్యాల, జనవరి 29: జగిత్యాల జిల్లా మల్యాల ఎక్స్ రోడ్డులోని అల్ఫోర్స్ ఎన్ఎస్పీ పాఠశాలలో సమ్మక్క-సారక్క జాతర కార్యక్రమాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు మేడారం జాతరను తలపించేలా సాంప్రదాయ దుస్తులు ధరించి, వివిధ సమ్మక్క-సారక్క వేషధారణలతో కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. వారు సమ్మక్క -సారక్క జాతరకు సంబంధించిన సంప్రదాయాలు, ఆచారాలు, పూజా విధానాలను వివరించి అందరినీ ఆకట్టు కున్నారు. వనదేవతలకు ఇష్టమైన బంగారాన్ని తులభారం చేసి అందరికీ పంచి పెట్టారు. సమ్మక్క-సారక్క జాతరకు దేశంలోని అనేక రాష్ట్రాల నుంచి ఆదివాసీలు మాత్రమే కాకుండా అన్ని వర్గాల ప్రజలు మేడారానికి తరలివచ్చి అమ్మవారిని భక్తిశ్రద్ధలతో కొలుస్తారని విద్యార్థులు వివరించారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో సాంస్కృతిక విలువలు, సంప్రదాయాలపై అవగాహన మరింత పెరిగిందని పాఠశాల యాజమాన్యం పేర్కొంది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.




# కోరుట్ల బరి... నేతల గురి

- ఆసక్తికరంగా కోరుట్ల పురపోరు
- బల్దియాపై స్పెషల్ ఫోకస్
- పట్టుకోసం నేతల పాకులాట
- ఛైర్ పర్సన్ కుర్చీపై ఖర్చీఫ్ వేసేలా స్కెచ్
- పూటకో తీరుగా రాజకీయం
- పార్టీలో చేరికలపై నజర్
- అలకలు, బుజ్జగింపులతో తలనొప్పి

**చురకలు ప్రతినిధి కోరుట్ల, జనవరి 29 :** కోరుట్ల రాజకీయం రోజురోజుకీ రసవత్తరంగా మారుతోంది. పురపోరులో నేతల చదరంగం ఆసక్తికరంగా మారింది. నేతలు ఒకరిని మించి మరొకరు పావు లు కదుపుతూ తమ సత్తా చాటుకునేందుకు సిద్ధమ య్యారు. ప్రధానంగా కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ పార్టీల ముఖ్యనేతలు తలకు మించిన భారంగా పురపోరుకు సై అంటున్నారు. అంతర్గత కుమ్ములాటలు, టికెట్ల కేటాయింపులు, అన్నింటికీ మించి రెబెల్స్ బెడద వెరసి కోరుట్ల మున్సిపల్ ఎన్నికల సందడి ఆయా నేతలకు అగ్నిపరీక్షలా మారిందని చెప్పొచ్చు. మున్సిపల్ ఎన్నికల వేళ... కోరుట్ల రాజకీయం వేడెక్కింది. మొదటినుంచి పార్టీలను నమ్ముకుని పనిచేసినవారు ఒకవైపు... రాత్రికి రాత్రి కండువాలు కప్పుకుని ముఖ్యనేతలకు దగ్గరైనవారు మరొకవైపు... అలా ఆయా పార్టీల్లో గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. మొన్నటివరకు అందరూ కలిసిపోయి పార్టీల కోసం పనిచేసినట్లు బయటకు కనిపించినా... మున్సిపల్ ఎన్నికల వేళ ఎవరేమిటి అనేది కొట్టొచ్చినట్లు కనిపిస్తోందని కార్యకర్తలు ముచ్చటించు కోవడం గమనార్హం. ఇక కాంగ్రెస్ అధికారంలో ఉండటంతో సహజంగానే ఆ పార్టీ నుంచి కౌన్సిలర్‌గా పోటీ చేసేందుకు చాలామంది సుముఖత వ్యక్తం చేస్తున్నారు. కోరుట్ల నియోజకవర్గం ఇన్‌ఛార్జ్ జువ్వాడి నర్సింగరావు అనుచరులుగా ముద్ర వేసుకున్నవారు పోటీ చేసేందుకు -2లో




### ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు

## అప్రమత్తంగా ఉండాలి

- జోనల్ అధికారులు, ఎఫ్ఎస్, ఎస్ఎస్ఈ టీములు తమ విధులు సక్రమంగా నిర్వర్తించాలి
- ఎన్నికల నియమావళి అమలులో ఉన్నందున 50 వేల లోపు నగదు మాత్రమే అనుమతి ఉంది.
- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ బి. సత్యప్రసాద్

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జనవరి 29 :** జిల్లాలో మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు అప్రమత్తంగా ఉండాలని, జోనల్ అధికారులు, ఎఫ్ఎస్టి, ఎస్ఎస్టి టీములు తమ విధులు సక్రమంగా నిర్వర్తించాలని, ఎన్నికల నియమావళి అమలులో ఉన్నందున 50 వేల లోపు నగదు మాత్రమే అనుమతి ఉందని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ అన్నారు. గురువారం కలెక్టరేట్ ఆడిటోరియంలో ఎన్నికల విధులకు సంబంధించి ఫ్లయింగ్ స్కాడ్, ఎస్.ఎస్.టి,ఎఫ్.ఎస్.టి, జోనల్ అధికారులు మరియు అసిస్టెంట్ ఎక్స్పెండిచర్ అబ్జర్వర్ తో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ ఎన్నికల నియమావళి ప్రకారం ప్రజలకు 50 వేల లోపు నగదు మాత్రమే -2లో



### లింగ నిర్ధారణ పరీక్షలు చేసే స్కానింగ్ సెంటర్లపై

## కఠిన చర్యలు తీసుకోవాలి

- స్కానింగ్ కేంద్రాల పనితీరుపై పర్యవేక్షించాలి
- ప్రభుత్వ ఆసుపత్రులలో అత్యధిక ప్రసవాలు జరిగేలా కార్యాచరణ
- ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట జనవరి 29 :** జిల్లా పరిధిలో లింగ నిర్ధారణ పరీక్షలు చేసే స్కానింగ్ సెంటర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని వైద్య ఆరోగ్య శాఖ అధికారులను ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. లింగ నిర్ధారణ పరీక్షల కేంద్రాలు, దవాఖానలకు అనుమతుల జారీ, నవజాత శిశు మరణాలపై వైద్య ఆరోగ్య శాఖ -2లో

## ఎల్వోసి అందించిన ఎమ్మెల్యే



చురకలు విలేకరి,మెట్‌పల్లి, జనవరి 29 : మెట్‌పల్లి పట్టణానికి చెందిన అబ్దుల్ జావిద్కు సీఎం సహాయనిధి నుండి మంజూరైన రూ. 1.50లక్షల ఎల్వోసిని గురువారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కోరుట్ల ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్ బాధితునికి అందించారు.ఎల్వోసి మంజూరుకు కృషి చేసిన ఎమ్మెల్యే డా.సంజయ్ కు బాధితుడు అబ్దుల్ జావిద్ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పట్టణ బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం కక్షసాధింపు చర్యలకు పాల్పడుతుంది

-మాజీ సీఎం కేసీఆర్‌కు నోటీసులు ఇవ్వడం దుర్మార్గం

-బిఆర్ఎస్ ఎమ్మెల్సీ ఎల్.రమణ



చురకలు ప్రతినిధి,జగిత్యాల,జనవరి 29 : కాంగ్రెస్ ప్రభుత్వం కక్షసాధింపు చర్యలకు పాల్పడుతుందని,మాజీ సీఎం కేసిఆర్కు నోటీసులు ఇవ్వడం దుర్మార్గమని బిఆర్ఎస్ ఎమ్మెల్సీ ఎల్.రమణ అన్నారు.గురువారం ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ సారథి కేసిఆర్‌కు కాంగ్రెస్ ప్రభుత్వం విచారణల పేరుతో సిట్ నోటీసులు జారీ చేయడం హేయమైన చర్యలు అని, కేవలం రాజకీయ కక్షసాధింపుతోనే నోటీసులు ఇచ్చారన్నారు. పదేళ్ల పాటు తెలంగాణ రాష్ట్రాన్ని పాలించిన కేసిఆర్ తెలంగాణను అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలిపారని, తెలంగాణ ప్రజలు కేసిఆర్ వెంటే ఉన్నారని, ప్రతీకార రాజకీయాలకు కాంగ్రెస్ ప్రభుత్వం పరాకాష్ఠగా మారిందన్నారు. ప్రజలు అన్ని గమనిస్తున్నారని,తగిన సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలే బుద్ధి చెబుతారన్నారు.

## నామినేషన్ ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించాలి.

-జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్.



చురకలు ప్రతినిధి, జగిత్యాల, జనవరి 29: నామినేషన్ ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ అన్నారు. మున్సిపల్ ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో జగిత్యాల మున్సిపల్ పరిధిలో ఎన్నికల నామినేషన్ కేంద్రాన్ని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ పరిశీలించారు. ఈ సందర్భంగా నామినేషన్ స్వీకరణకు చేసిన ఏర్పాట్లు గమనించి పలు సూచనలు చేశారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు నామినేషన్ ప్రక్రియ సజావుగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఎలాంటి పొరపాట్లు జరగకుండా నామినేషన్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. నోటిఫికేషన్ ప్రక్రియ లో భాగంగా నోటీస్ బోర్డుపై ప్రదర్శించిన విధానాన్ని పరిశీలించారు. నామినేషన్ స్వీకరణ సమయంలో ఆర్వో, ఏఆర్వోల విధులను క్షుణ్ణంగా వివరించారు. అభ్యర్థులకు అవసరమైన సహకారం అందించాలని సూచించారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను తు.చ తప్పకుండా పాటిస్తూ, ప్రశాంత వాతావరణంలో ఎన్నికల ప్రక్రియను నిర్వహించాలని అన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి పక్కాగా అమలయ్యేలా చూడాలన్నారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఎలాంటి సందేహాలు ఉన్నా పై అధికారులను సంప్రదించాలని సూచించారు. అధికారులు అందరిని సమన్వయం చేసుకుంటూ తమ విధులు జాగ్రత్తగా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మధుసూదన్, డిపివో మదన్ మోహన్, మున్సిపల్ కమిషనర్ స్పందన, తహసీల్దార్ రాం మోహన్ రావు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కోరుట్ల బరి...

మొదటి పేజీ తరువాయి... ముందుకొస్తున్నారు. అయితే అసెంబ్లీ ఎన్నికల తర్వాత ఇతర పార్టీల నుంచి కాంగ్రెస్ పార్టీకి జంప్ అయినవారు కొకొల్లలు. పాత నీరు... కొత్త నీరు అన్నట్లుగా కాంగ్రెస్ పార్టీలో అప్పటి నేతలు... ఇప్పటి నేతలుగా రాజకీయం నడుస్తుందనేది చర్చనీయాంశమైంది. మొత్తానికి బల్దియాపై ఎలాగైనా కాంగ్రెస్ జెండా రెపరెపలాడించాలనే బలమైన సంకల్పంతో పావులు కదుపుతున్నారు జువ్వాడి సోదరులు. తద్వారా కాంగ్రెస్ పార్టీకి గిఫ్ట్ ఇచ్చినట్లవుతుందనేది వారి అంతరంగంగా కనిపిస్తోంది. అయితే టికెట్ల కేటాయింపులో అసంతృప్తులు, అలకలు లేకుండా బుజ్జగింపులతో ఎలా సర్దుబాటు చేస్తారనేది హాట్ టాపిక్‌గా మారింది.బీఆర్ఎస్ పార్టీ ముఖ్యనేతలు కూడా కోరుట్ల పీఠంపై కన్నేశారు. కోరుట్ల బరిలో ఎలాగైనా సత్తా చాటాలని ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్... పార్టీ పెద్దల మెప్పు పొందడానికి శాయశక్తులా కృషి చేస్తున్నారు. క్షేత్రస్థాయిలో క్యాడర్‌ను ప్రోత్సహించుకుంటూ పురపోరుకు సై అంటున్నారు. ఆ క్రమంలో పార్టీలో చేరికలపై ప్రధానంగా దృష్టి సారించారు. జల్లెడ పట్టినట్లుగా... ఒక్కరొక్కరిని సెలెక్టివ్‌గా కారు ఎక్కించేస్తున్నారు. ఇప్పటికే పలువురికి గులాబీ కండువా కప్పి కౌన్సిలర్లుగా పోటీ చేసేలా వారిని ఉత్తేజపరుస్తున్నారు. ఆ క్రమంలో ఆయా వార్డుల్లో యువత పెద్దసంఖ్యలో చేరేటట్లుగా ప్లాన్ వేసి సక్సెస్ అయినట్లు కనిపిస్తోంది.ఇక రేసులో ఉన్న బీజేపీ కూడా కోరుట్ల బల్దియాను కైవసం చేసుకోవడానికి పావులు కదుపుతోంది. ఆ క్రమంలో కొత్త ఎత్తుగడకు తెరలేపారు నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్. తాజాగా కోరుట్లకు చెందిన ప్రముఖ డాక్టర్‌తో పాటు కొంతమంది ముఖ్యులకు కాషాయ తీర్థం పోయించారు. అదెలాగుంటే బీజేపీనే నమ్ముకుని పార్టీ కోసం ఎన్నో ఏళ్లుగా శ్రమిస్తున్న నిజమైన కరడుగట్టిన కార్యకర్తలకు కౌన్సిలర్ టికెట్లు ఇస్తామని హామీ ఇవ్వడం ప్లస్ పాయింట్ అని చెబుతున్నారు పార్టీశ్రేణులు. అదెలావుంటే కోరుట్ల పురపోరులో... తాము నమ్ముకున్న పార్టీల నుంచి ఒకవేళ టికెట్ రాని పక్షంలో గోడ దూకేందుకు కూడా కొందరు రెడీగా ఉన్నట్లు సమాచారం. నిన్నటిదాకా ఒక లెక్క... ఇవాళ్టి నుంచి మరొక లెక్క అనే రీతిలో కండువాలు మార్చేందుకు సైతం సిద్ధంగా ఉన్నట్లు తెలిసింది. అంతేకాదు తమకు ప్రజాదరణ బలంగా ఉందని నమ్ముతున్న కొందరు స్వతంత్ర అభ్యర్థులుగా పోటీ చేసేందుకు కూడా సై అంటున్నారనే టాక్ వినిపిస్తోంది. మరోవైపు నామినేషన్ల పర్వం ఊపందుకోవడంతో ఏ రాత్రి ఎలాంటి మార్పులు చోటు చేసుకుంటాయోననే ఉత్కంఠ నెలకొంది. తెల్లారేసరికి ఏ నాయకుడు ఏ పార్టీలో ఉంటారో చెప్పడం కష్టంగా ఉందనే చర్చ కూడా జోరందుకుంది. మొత్తానికి త్రిముఖ పోటీలో కోరుట్ల బల్దియా పోరులో ఏ పార్టీ వ్యూహం ఫలిస్తుందో చూడాలి. ఓటర్లు ఎవరిని కరుణిస్తారనేది ఓట్ల డబ్బాలు తేల్చాల్సిందే మరి.

# ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు.. అప్రమత్తంగా ఉండాలి

మొదటి పేజీ తరువాయి.... అనుమతి ఉందని, 50 వేలకు పైబడి ఉన్న నగదు కు సంబంధిత పత్రాలు చూపించాల్సి ఉంటు ఉందని తెలిపారు. ఎన్నికల సమయంలో ఎవరు ఏమి చేయాలి, ఏమి చేయకూడదు, స్పెషల్ టీమ్లు పాత్ర ఎలా ఉంటుందనే విషయాలపై వివరించారు. ఎన్నికలు నిష్పక్షికంగా నిర్వహించడంలో ఈ బృందాల పాత్ర కీలకంగా ఉంటుందన్నారు. జోనల్ అధికారులకు మేజిస్ట్రేట్ పవర్ అధికారాలు ఉంటాయని, వారికి వచ్చే సమాచారం, పౌరులు చేసే ఫిర్యాదుల ఆధారంగా వీరి కార్యాచరణ ఉండాలని తెలిపారు. ఎన్నికల సందర్భంగా ఆయా పార్టీల నాయకులు పెట్టే ప్రలోభాలు, ఇచ్చే బహుమతులు, పంచే డబ్బులు, మద్యం వంటి వాటిపై కూడా ఈ ప్రత్యేక ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు దృష్టిసారించాలని సూచించారు. రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికల పోలింగ్ కేంద్రాలు, బూత్లు, ఎన్నికల ఏర్పాట్లు, ప్రక్రియను వీరు పరిశీలిస్తారని, అవసరమైతే స్థానిక అధికారులకు సలహాలు, సూచనలు, ఆదేశాలు ఇస్తారని పేర్కొన్నారు. ఫ్లయింగ్ స్క్వాడ్ల విధి నిర్వహణ ఎప్పటికప్పుడు కెమెరాలో రికార్డు అవుతుందని, ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నుంచి మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలులోకి వచ్చిందని ఎం.సి.సిలో జోనల్ అధికారులు, ఎఫ్.ఎస్.టి, ఎస్.ఎస్.టిలు మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ఉల్లంఘించిన వారిపై తీసుకున్న చర్యలపై రోజువారీ నివేదిక అందించేలా సిబ్బందికి సూచనలు చేశారు, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు అప్రమత్తంగా ఉండాలని, వారిని జి.పి.ఎస్ ట్రాక్ సిస్టం ద్వారా నిరంతరాయంగా పరిశీలిస్తామని తెలిపారు. ఎటువంటి సంఘటనలు జరిగినా సీసీ కెమెరాల ద్వారా పర్యవేక్షిస్తామని తెలిపారు. ఎన్నికల నిర్వహణలో ఎన్నికల నిర్వహణలో భాగంగా మద్యం, లిక్కర్ తదితర వస్తువులు పట్టుబడ్డ సమయంలో ఫ్లయింగ్ స్క్వాడ్, సర్వేలెన్స్ వీడియో రికార్డ్ తప్పనిసరిగా చేయాలన్నారు. రాజకీయ పార్టీల మీటింగ్స్, బ్యానర్లు మొదలైన సామాగ్రి పై వీడియో సర్వేలెన్స్ టీమ్లు రికార్డు చేయాలని తెలిపారు. ఫ్లయింగ్ స్క్వాడ్ టీమ్లు సీజ్ చేసిన నగదును పోలీసులకు సమర్పించాలని, ఎఫ్.ఐ.ఆర్ నమోదు కాని నగదును డిస్ట్రిక్ట్ గ్రీవెన్స్ సెల్ కు సమర్పించాలని తెలిపారు. ఈ సెల్ తగిన ఆధారాలను పరిశీలించి నేరారోపణ లేకపోతే ఆ నగదు ను సంబంధిత వ్యక్తులకు అందజేస్తారు. ఏ రకంగాను ప్రజలను ప్రలోభాలకు గురి చేయకుండా ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. అనుమతి లేని నగదు ఉందన్న సమాచారం అందిన వెంటనే ఇన్ కం ట్యాక్స్ అధికారులకు సమాచారం అందించాలని తెలిపారు. ప్రభుత్వ వాహనాలను కూడా చెక్ చేసే అధికారం ఉన్నదని తెలిపారు. ఎలాంటి సమస్యలు ఎదురైనా కలెక్టరేట్ లో 24/7 పని చేసే కంట్రోల్ రూమ్ అందుబాటులో ఉందని, అలాగే ఎలాంటి సమస్యలు ఎదురైనా కంట్రోల్ రూమ్ నెంబర్ 9666234383 ను సంప్రదించాలని సూచించారు. అధికారులు సమన్వయంతో తమకు అప్పగించిన ఎన్నికల విధులు తమకు అప్పగించిన మేరకు నిర్వర్తించాలని ఆదేశించారు. అనంతరం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్, ఎక్స్పెండీచర్ అబ్జర్వర్ డి. శ్రీనివాస్ లు మాట్లాడుతూ జోనల్ అధికారులకు, ఎఫ్ ఎస్ టి, ఎస్ ఎస్ టి మరియు అసిస్టెంట్ ఎక్స్పెండిచర్స్ అబ్జర్వర్స్ కు క్షేత్ర స్థాయిలో ఎదురయ్యే అంశాల పైన పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నోడల్ అధికారులు మనోజ్ కుమార్, వి. భాస్కర్, పి. నరేష్, రవి కుమార్, శ్రీనివాస్ గౌడ్, జిల్లా ఎన్నికల విభాగం, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# లింగ నిర్ధారణ పరీక్షలు చేసే స్కానింగ్ సెంటర్లపై కఠిన చర్యలు తీసుకోవాలి

మొదటి పేజీ తరువాయి... అధికారులు, సంక్షేమ శాఖ, పోలీస్ శాఖ, అగ్నిమాపక శాఖ అధికారులతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సుదీర్ఘ సమీక్ష సమావేశం గురువారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ, జిల్లాలోని స్కానింగ్ కేంద్రాల పనితీరుపై నిరంతరం పర్యవేక్షించాలని, భ్రూణ హత్యలు జరగకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పీ సీ ఎన్ డీ యాక్ట్ సంబంధించి ఎప్పటికప్పుడు జిల్లా అడ్వైజర్ కమిటీ సమావేశాలు నిర్వహించాలని సూచించారు. భ్రూణ హత్యలతో మగ, ఆడ పిల్లల లింగ నిష్పత్తిపై ప్రభావం చూపుతుందని తెలిపారు.ఆడ అయినా.. మగ అయినా ఒకటేనని, ఇద్దరూ సమానమేనని స్పష్టం చేశారు. దీనిపై వైద్య ఆరోగ్య, జిల్లా సంక్షేమ శాఖ అధికారులు అవగాహన కల్పించాలని సూచించారు. స్కానింగ్ కేంద్రాల పనితీరుపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, నిబంధనలు అతిక్రమించే వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే పరిణామాలు, ఇతర అంశాలపై అవగాహన కల్పించేందుకు జిల్లాలోని అన్ని ప్రైవేటు ఆసుపత్రుల రేడియాలజిస్ట్ లు, ల్యాబ్ టెక్నిషియన్లతో సమావేశం ఏర్పాటు చేయాలని సూచించారు.జిల్లాలో నూతన ఆసుపత్రులు ఏర్పాటుకు రిజిస్ట్రేషన్ ప్రక్రియ నిబంధనల ప్రకారం చేయాలని, ఆయా ఆసుపత్రులకు మున్సిపల్, అగ్నిమాపక, వైద్య ఆరోగ్య శాఖ అనుమతులు తప్పనిసరిగా ఉండాలని స్పష్టం చేశారు. అన్ని అనుమతులు ఉన్న వాటికి నిబంధనల ప్రకారం అనుమతులు మంజూరు జారీ చేస్తామని తెలిపారు.

**నవజాత మరణాలు జరగకుండా చర్యలు**

జిల్లాలో నవజాత మరణాలు జరగకుండా అన్ని చర్యలు తీసుకోవాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. జిల్లాలో గత నాలుగు నెలల్లో జరిగిన నవజాత శిశువుల మరణాలపై సమీక్ష చేశారు. ఆయా శిశువుల తల్లి ఆరోగ్య పరిస్థితి, ఇంతకుముందు ఎందరు పిల్లలు ఉన్నారు. నవజాత శిశువుల మరణానికి కారణాలపై వివరాలు సేకరించారు. పిల్లల జననాల మధ్య కచ్చితంగా నిర్ణీత సమయం ఉండాలని, దీంతో తల్లి, పుట్టబోయే బిడ్డకు ఎంతో మేలని స్పష్టం చేశారు. వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది, అంగన్వాడీ సిబ్బంది సమన్వయంతో అవగాహన కల్పించాలని సూచించారు. నవజాత పిల్లల సంరక్షణ, పాలు పట్టించడం, మిగితా అంశాలపై బాలింతలు, కుటుంబ సభ్యులకు వివరించాలని తెలిపారు.

**సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలి..**

ప్రభుత్వ ఆసుపత్రులలో సేవలపై విస్తృత అవగాహన కల్పించాలని, అత్యధికంగా ప్రసవాలు జరిగేలా తీసుకోవాలని, సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలని, అత్యవసరమైన పక్షంలోనే సీ సెక్షన్ ఆపరేషన్లు చేయాలని ఇంచార్జి కలెక్టర్ సూచించారు. గర్భిణులపై వైద్యులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, నిరంతరం వారి ఆరోగ్య పరిస్థితిపై పర్యవేక్షణ కొనసాగించాలని ఆదేశించారు.

# ఎస్సారెస్పీ ఉప కాలువలు ధ్వంసం చేస్తే కేసులే

**-మెట్‌పల్లి డివిజన్ నీటిపారుదల శాఖ ఈఈ సురేష్**



**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం జనవరి (29) :** ఎస్సారెస్పీ ఉపకాలువలు ధ్వంసం చేసిన,కబ్జా చేసిన కేసులు వేస్తామని మెట్ పల్లి డివిజన్ నీటి పారుదల శాఖ ఈఈ వేంపటి సురేష్ అన్నారు.గురువారం జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని బర్దిపూర్ గ్రామ శివారులో కాకతీయ ఉపకాలువ డిస్ట్రిబ్యూటర్ డి-24ను పరిశీలించారు .ఈసందర్భంగా ఈఈ మాట్లాడుతూ అభివృద్ధి పెరిటా కాలువలను ధ్వంసం చేసి చివరి అయాకట్టు వరకు రైతులకు సాగునీరు పోకుండా చేసే వారిపైన కేసులు పెడతమన్నారు.రహదారి ప్రక్కన కాలువ స్థలంలో స్వాగత తోరణం నిర్మాణం చేస్తె రైతులకు నీరు ఎలా వెలుతోదని వెంటనే కాలువ స్థలంలో ఎలాంటి నిర్మాణం చేయ్యరాదన్నారు. ఈఈ వెంట డిఈ మురళి కృష్ణా, ఎఈఈ లు చెతన్,సాజీత్,ఎఈ కవిత సిబ్బంది ఉన్నారు.

# త్వరితగతిన మహిళ సంఘ భవనాలు పూర్తి చేయాలి

**-ఇబ్రహీంపట్నం ఎంపీడీవో సిహెచ్ గణేష్**



**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం జనవరి (29) :** త్వరితగతిన మహిళ సంఘ భవనాలు పూర్తి చేయాలని జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల ఎంపిడివో సిహెచ్ గణేష్ అన్నారు. గురువారం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా ఇబ్రహీం పట్నం,యామపుర్ గ్రామలలో4 మహిళల సంఘ భవనాలకు తహసీల్దార్ వరప్రసాద్,ఎపియం ఎ శంకర్,స్థానిక సర్పంచ్,మహిళసంఘల నాయకురాల తో కలిసి భూమి పూజకార్యక్రమం నిర్వహించారు. ఒక్కో భవనానికి రుపాయలు 10 లక్షల నిధులు ఉపాధి హామీ పథకం ద్వారా మంజూరి అయినట్లు, మంజూరికి కృషి చేసిన ఎంపీడీవో గ కృతజ్ఞతలు ఎపియం తెలియజేశారు. జిల్లాలో మొట్ట మొదటిసారిగా ఇబ్రహీంపట్నం మండలనికి 13 గ్రామ సంఘ భవనాలు అందించడం జరిగిందని ఎంపీడీవో గణేష్ పెర్కొన్నారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ లు బద్దం గోపి,కనుక నాగేష్, ఉప సర్పంచులు నాంపల్లి రమేష్, వార్డు సభ్యులు,మహిళలు ఐకేపీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కోరుట్ల ఆర్డిఓ కార్యాలయంలో మెగా రక్తదాన శిబిరం

**-ముఖ్య అతిథులుగా పాల్గొన్న జిల్లా రవాణా శాఖ అధికారి మునిగేళ్ల శ్రీనివాస్**



**చురకలు ప్రతినిధి కోరుట్ల, జనవరి 29 :** రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా కోరుట్ల రవాణా శాఖ కార్యాలయంలో గురువారం మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి జగిత్యాల జిల్లా రోడ్డు భద్రత శాఖ అధికారి మునిగేళ్ల శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనాలు నడుపుతున్న సమయంలో సెల్‌ఫోన్ వినియోగం అత్యంత ప్రమాదకరమని హెచ్చరించారు. అలాగే మద్యం సేవించి వాహనం నడపడం వల్ల ప్రాణాపాయం ఏర్పడే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. కుటుంబాల భవిష్యత్తు కుటుంబ యజమానులపై ఆధారపడి ఉంటుందని, అందుకే ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నిబంధనలు పాటిస్తూ బాధ్యతాయుతంగా ప్రవర్తించాలని సూచించారు.రోడ్డు భద్రత వారోత్సవాల భాగంగా నిర్వహించిన ఈ రక్తదాన శిబిరంలో సుమారు 25 మంది స్వచ్ఛందంగా రక్తదానం చేసినట్లు జిల్లా రవాణా శాఖ అధికారి మునిగేళ్ల శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమం ప్రజల్లో రోడ్డు భద్రతతో పాటు సేవాభావాన్ని పెంపొందించిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరవాణా అధికారి మునిగేళ్ల శ్రీనివాస్, పి ప్రమీల ఏ ఎమ్ వి ఐ, షేక్ రియాజ్ ఏ ఎమ్ వి ఐ, కానిస్టేబుల్స్ హోంగార్డ్స్ కోరుట్ల డ్రైవింగ్ స్కూల్స్ మెట్పల్లి డ్రైవింగ్ స్కూల్స్ యజమానులు పాల్గొన్నారు.



# సబ్ సెంటర్‌ను తనిఖీ చేసిన డిఎంహెచ్ఓ

**చురకలు విలేకరి, ఎండపల్లి, జనవరి 29 :**

ఎండపల్లి మండలంలోని రాజారాంపల్లి సబ్ సెంటర్ ను జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ సుజాత గురువారం సందరి చించారు. ఈ సందర్భంగా సబ్ సెంటర్కు సంబంధించిన అన్ని రికార్డులను ఆమె పరిశీలించారు. సబ్ సెంటర్ పరిధిలోని హైపర్ టెన్షన్, దయాబెటిస్, లెప్రసీ, టీబీ, ఎన్సీడీ కేసుల వివరాలతో పాటు కుక్క కాటు, కోతి కాటు వ్యాక్సిన్లు, మందుల లభ్యతపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం సమ్మక్క -సారక్క జాతర సందర్భంగా ఏర్పాటు చేసిన హెల్త్ క్యాంపును డా. సుజాత సందర్శించారు. జాతర సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆమె సూచించారు.ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ పి. లవ కుమార్, డీపీవో రవీందర్, డీపిహెచ్ఎన్



జ్యోతి, (సూపర్వైజర్ మనోరమ, ఏఎన్ఎం పి. లావణ్య, ఎంపిహెచ్ఎ (ఎం) శ్రీనివాస్, ఆశ కార్యకర్తలు జమున, సరస్వతి పాల్గొన్నారు.

## ప్రారంభమైన పాఠశాల సముదాయ సమావేశాలు



**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం జనవరి (29) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులకు పాఠశాల సముదాయ సమావేశాలు పారంభమయ్యాయి.సమావేశాన్ని ఉద్దేశించి మండల విద్యాధికారి బండారి మధు మాట్లాడుతూ ఈ పాఠశాల సముదాయం లను సద్వినియోగం చేసుకొని ఇక్కడ చర్చించినటువంటి వినూత్నమైన పద్ధతులను మీ మీ పాఠశాలలో అనుసరించాలని ఎఫ్ ఎల్ ఎన్‌కు సంబంధించిన మిడ్లైన్ టెస్ట్ ఆధారంగా విద్యార్థులందరూ ఎండ్ లైన్ టెస్ట్ వరకు పురోగతి సాధించే విధంగా చూడగలరని,ఎఫ్ ఎల్ ఎస్ మాక్ టెస్ట్ 2 నిర్వహించాలన్నారు.ఇందులో రిసోర్స్ పర్సనల్ శ్రీధర్,శివ కుమార్,సిఆర్‌పిలు రవీందర్,శివరాం మరియు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించిన ఎంపిడిఓ



**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం జనవరి (29) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని ఫకీర్ కొండాపూర్ గ్రామంలో గురువారం ఇబ్రహీంపట్నం ఎంపీడీవో సిహెచ్ గణేష్ ఇందిరమ్మ ఇళ్లను,నర్సరీ పనులను పలు అభివృద్ధి పనులను పరిశీలించారు.సిబ్బందికి పలుసుచనలు చేశారు. ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తోట రమేష్, పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్,సింగని మారుతి,ఇందిరమ్మ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## దేశంకోసం - ధర్మం కోసం బీజేపీని బలపర్చండి

**-జగిత్యాల 22 వార్డులో అరవ లక్ష్మిఇంటింటి ప్రచారం**



**చురకలు విలేకరి జగిత్యాల,జనవరి (29) :** ప్రధాని నరేంద్రమోడీ నాయకత్వంలో దేశం అన్నీ రంగాల్లో ఎంతో అభివృద్ధి సాధించిందని జగిత్యాల మున్సిపల్ కౌన్సిలర్ అభ్యర్థి అరవ లక్ష్మి రాజు అన్నారు.జగిత్యాల మున్సిపల్లో 22 వ వార్డు కౌన్సిలర్ బీజేపీ అభ్యర్థిగా అరవ లక్ష్మి- రాజు, 18 వ వార్డు అభ్యర్థిగా ఏసిఎస్ రాజు నామినేషన్లు వేశారు. నామినేషన్ అనంతరం 22 వార్డులో విద్యానగర్ లో బీజేపీ కి ఓటు వేసి నన్ను మెజారిటీతో లక్ష్మి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. దేశం కోసం, ధర్మం కోసంబీజేపీ అభ్యర్థులను ని బలపర్చండని లక్ష్మి ఓటర్లను అభ్యర్తించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులూ బాషెట్టి దుబ్బరాజం, చిట్ల గంగాధర్, అక్కినపెల్లీ కాశీనాదం , సతీష్ , బిట్టు తదితరులు పాల్గొన్నారు.

# నేటినుండే స్థంభంపల్లి వెంకటేశుని బ్రహ్మోత్సవాల జాతర

## -అన్ని ఏర్పాట్లుపూర్తి చేసిన ఆలయ కమిటీ

**చురకలు, విలేఖరి,వెల్గటూర్, జనవరి 29 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం స్థంభంపల్లి గ్రామ సమీపంలోని గుట్టపై స్వయం భూగా వెలిసి భక్తుల కోర్కెలు తీరుస్తూ భక్తుల ఆదరణ పొందుతున్న శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో నేటి నుండి 5 రోజుల పాటు జరిగేబ్రహ్మోత్స వాల జాతరకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేశారు. ప్రతియేడు లాగే 30న,శుక్రవారంస్వామివారి కళ్యాణం, 31న,అభిషేకాలు,నిత్యార్చనలు, మొక్కులుచెల్లించుకొనుట, ఫిబ్రవరి 01 న,పుష్పోత్సవం,డోలోత్సవం,సేవా ఊరేగింపు,02 న, ఉదయం దర్శనాలు, సాయంత్రం రథోత్సవం,ఏకాంత సేవా, 03న,సేవా ఊరేగింపు,ఎడ్లబండ్ల పోటీలునిర్వహించ నున్నట్లుఆలయ



ఉత్సవకమిటీ తెలిపింది.ఎన్నడూ లేనివిదంగా ఈ బ్రహ్మోత్సవాలకు భక్తులతో సేకరించిన విరాళాలతో ఆలయ ప్రాంగణంలో కళ్యాణమండపం, ఆవరణలో ఫ్లోరింగ్ పనులతో పాటు పలు అభివృద్ధి పనులు చేపట్టి యుద్ధప్రాతిపదికన పూర్తిచేస్తున్నారు.ఈ అభివృద్ధి పనులను చూసి స్వామివారి భక్తులు స్పందిస్తూ తమకు తోచిన విరాళాలు అందజేస్తూ సహకారం అందిస్తున్నారు.స్థానిక మాజీ ప్రజా ప్రతినిధి చల్లూరి రాంచంద్రంగౌడ్ కుటుంబ సభ్యులు స్వామి వారి ఉత్సవ విగ్రహాలు అందజేశారు.చుట్టుప్రక్కల గ్రామాల భక్తులతోపాటు సుదూర ప్రాంతాలకు చెందిన భక్తులు ఆలయ కమిటీకి విరాళాలు పంపిస్తూ తమకు స్వామి పైనున్న భక్తిని చాటుకొం టున్నారు.నేటివరకు దాదాపు 7లక్షల పైచిలుకు విరాళాలు వచ్చినట్లు ఉత్సవ కమిటీ పేర్కొంది.అయిదు రోజుల పాటు అత్యంత వైభవంగా నిర్వహించే ఈ బ్రహ్మోత్సవాల జాతరకు చుట్టుప్రక్క గ్రామాలే కాకుండా సుదూర ప్రాంతాల కు చెందిన వేలాది మంది భక్తులు పాల్గొననున్నారు.ఈ బ్రహ్మోత్స వాలను విజయవంతంచేయడానికి ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ చింతల రాజయ్య, గ్రామ సర్పంచ్ రాజయ్య,ఉపసర్పంచ్ యాగండ్ల గంగరాజం,వార్డు సభ్యులు, ఆలయ అర్చకులు మాజీ ప్రజాప్రాతి నిధులు,గ్రామ ప్రముఖులు,యువకు లు అన్ని రకాల ఏర్పాట్లు చేస్తూ నిర్విరామ కృషి చేస్తున్నారు.



# వెల్గటూర్‌లో సమ్మక్క సారలమ్మ జాతర



**చురకలు,విలేఖరి,వెల్గటూర్,జనవరి 29 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల కేంద్రం క్రషర్ గుట్టల సమీపంలోని సమ్మక్క, సారల మ్మ గద్దెలపైకి గురువారం సమ్మక్క రావడంతో జాతరకు భక్తులు పోటెత్తారు.వెల్గటూర్ గ్రామ సర్పంచ్ బండమీది కవితగోపి కుటుంబ సమేతంగా గద్దెలవద్దఅమ్మవార్లను దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు.భక్తులు అధికసంఖ్యలో పాల్గొని బంగారం (బెల్లం) తులాబారంచేసి మొక్కులు తీర్చుకున్నారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు దండుగుల రామయ్య,సభ్యులు రాజయ్య,పల్లపు నర్సింగం,గంగరాజు,వెంకటేష్, పల్లపు రాజు,పల్లపు అశోక్,దండుగుల రవీందర్,ఒడ్డెర కులపెద్దలు పాల్గొన్నారు.

# ఉత్తమ లైన్మెన్ రాజుకు సన్మాణం



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం జనవరి (29) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని వేములకుర్తి గ్రామంలో విధ్యుత్ శాఖ లో లైన్ మెన్‌గా పని చేస్తున్న కోలిపాక రాజు గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఉత్తమ లైన్ మైన్ గా జిల్లా విధ్యుత్ శాఖ అదికారి సుదర్శనం చేతులమీదుగా ప్రశంస పత్రం పోందటం పట్ల గురువారం బర్దిపుర్ గ్రామంలో మాజీ సర్పంచ్ సంఘం సాగర్ గ్రామస్తులు శాలువలతో ఘణంగ సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో గాందరి శ్రీకాంత్,రాము,మల్కయ్య గ్రామస్తులు పాల్గొన్నారు.

# గంగనాల ఆయకట్టు సాగునీటికి శాశ్వత పరిష్కారనికి కృషి

## -నీటిపారుదల శాఖ సుపరిడింట్ ఇంజనీర్ వి జగదీశ్


**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం జనవరి (29) :** గగనాల ఆయకట్టు సాగునీటి కోసం శాశ్వత పరిష్కారానికి కృషి చేస్తామని పోచంపాడ్ నీటిపారుదల శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ వి జగదీశ్ అన్నారు.గురు వారం జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం లోని వేములకుర్తి గ్రామ శివారులోని గోదవరి నదిపైన 1959 లో నిర్మాణం చేసిన గంగనాల



అయకట్టును సుపరిడింట్ ఇంజనీర్ ఉన్నత అదికారులతో కలిసి పరిశీలించారు.సదర్ మాట్ మాట్ బ్యారెజి నిర్మాణంతో గంగనాల అయాకట్టు నీరు రాక పోవటంతో ఇబ్రహీంపట్నం,మల్లపుర్ మండలాలలకు నిరు రావటం లేదని గతం లో రైతులు దర్న చేయగా,జనవరి 16 సదర్‌మాట్ భ్యారేజ్ పారంభోత్స వాని ముఖ్యమంత్రి ఎనుముల రెవంత్ రెడ్డి కీ కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంంజయ్ త్రిడి ప్రింట్ ద్వారా అయకట్టు కు జరిగె నష్టం ను వివరించగా ముఖ్యమంత్రి నిటిపారుదల శాఖ కు ఆదేశించగా పోచంపాడ్ నుండి ఉన్నత అదికారి పర్యవేక్షణలో గంగనాల ను పరిశీలించారు.నీరు రావటం కోసం సైడ్ వాల్ తదితర సమస్యలు గుర్తించి అంచానాలను సిద్దం చేయ్యాలని నీటి పారుదల అదికారులకు సుచించారు. ఇక్కడ ఈఈ సురేష్,డిఈ మురళి కృష్ణ, ఎఈఈ లు చైతన్ , సాజిత్,ఎఈ కవిత తదితరులు ఉన్నారు.

# అక్రిడిటేషన్ ఉంటేనే వాహానాలపై ప్రెస్ స్టిక్కర్ వేసుకోవాలి

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జనవరి 29 :** సమాచార పౌరసంబంధాల శాఖ నుంచి అధికారికంగా అక్రిడేటేషన్ కార్డులు పొందిన జర్నలిస్టులు మాత్రమే తమ వాహనాలపై ప్రెస్ అని రాసుకోవాలని లేదా స్టిక్కర్లు వేసుకోవడాలని డీపీఆర్వో పల్లికొండ నరేష్ తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ అక్రిడిటేషన్ లేని వ్యక్తులు వాహానాల పై ప్రెస్ అని రాసుకోవడం మోటారు వాహన చట్టానికి విరుద్ధమన్నారు. ఈ మేరకు



రాష్ట్ర సమాచార పౌరసంబంధాల శాఖ కమిషనర్ ప్రి యాంక ఆదేశాలు జారీ చేసినట్లు వెల్లడించారు. నిబంధనలు ఉల్లంఘించేవారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. వాహనాలపై అనధికారికంగా ప్రెస్ స్టిక్కర్లు వేసుకున్నవారిని గుర్తించేందుకు తనిఖీలు చేస్తామని తెలిపారు.

# రెండవ రోజు 40 నామినేషన్లు

**చురకలు విలేకరి, ధర్మపురి, జనవరి 29 :**

ఎన్నికల భాగంగా రెండవ రోజు గురువారం 38 మంది అభ్యర్థులు 40 నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. కాంగ్రెస్ పార్టీ నుండి 17 మంది అభ్యర్థులు, బీఆర్ఎస్ నుండి 11 మంది, బిజెపి నుండి 8 మంది, స్వతంత్ర అభ్యర్థులుగా నలుగురు అభ్యర్థులు నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు. అభ్యర్థులకు ఇబ్బందులు కలగకుండా మున్సిపల్ కమిషనర్ మామిళ్ల శ్రీనివాస్ రావు ఏర్పాట్లను చేశారు. 12వ వార్డు బిఆర్ఎస్ అభ్యర్థిగా తిరుమందాస్ అనూష, 1వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా అయ్యోరి వేణుగోపాల్, 10వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థిగా సంగి ఆనంద్ రెండు మరియు మూడు వార్డుల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా పురాణపు కిరణ్మయి, 13వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థిగా చీపిరిశెట్టి రాజేశ్,7 వ వార్డు లో బీఆర్ఎస్ అభ్యర్థి



గా సుధాకర్,1వ వార్డు లో బీఆర్ఎస్ అభ్యర్థి గా పెరుమాండ్ల ఎల్లగౌడ్,11 వ వార్డు లో బీఆర్ఎస్ అభ్యర్థి గా ఎల్లాల వెన్నెల, 14 వ వార్డులో బిఆర్ఎస్ అభ్యర్థిగా సంగిరేఖ, మూడవ వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఇందారపు రామయ్య, 8వ వార్డులో బిజెపి అభ్యర్థిగా దొనకొండ లత 2వ వార్డులో బిజెపి అభ్యర్థిగా గాజులు లక్ష్మి సుజాత, 9వ వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా వీరవేని నాగలక్ష్మి, 10 వ వార్డులో స్వతంత్ర అభ్యర్థిగా మామిడి వినోద్, 13వ వార్డులో బిజెపి అభ్యర్థిగా సోమిశెట్టి శివ సాయి, 7వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థిగా వాంకుడోత్ విజయబాబు, 1వ వార్డు నుండి బిజెపి అభ్యర్థిగా నారవేణి మూర్తి, 5వ వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా వేముల నాగలక్ష్మి, 4 వ వార్డులో బిఆర్ఎస్ అభ్యర్థిగా బాక్ శేఖర్, 14వ వార్డులో బిజెపి అభ్యర్థిగా పిల్లి జ్యోతి, 15వ వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఓజ్జల లక్ష్మణ్ 4 వ వార్డులో బిజెపి అభ్యర్థిగా కొత్తకొండ రాజు, 15వ వార్డులో స్వతంత్ర అభ్యర్థిగా ముక్తినేని లక్ష్మణ్ 6వ వార్డులో బిజెపి అభ్యర్థిగా సామ శివాని మూడో వార్డులో స్వతంత్ర అభ్యర్థిగా నరేందర్, ఆరో వార్డులో కాంగ్రెస్ అభ్యర్థిగా ముడిసిల ప్రశాంత్ ఎనిమిదవ వార్డులో బిజెపి అభ్యర్థిగా వర్తిని వీణ 12వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థిగా చుక్క సంధ్య, ఆరో వార్డులో బిఆర్ఎస్ అభ్యర్థిగా మామిడి శివ సాయి, ఎనిమిదో వార్డులో కాంగ్రెస్ అభ్యర్థిగా బొల్లారపు భూలక్ష్మి, 15వ వార్డులో స్వతంత్ర అభ్యర్థిగా వడ్లూరి సునీల్, నాలుగో వార్డులో బిఆర్ఎస్ అభ్యర్థిగా వేముల రజిత, నాలుగో వార్డులో కాంగ్రెస్ అభ్యర్థిగా కొమురెల్లి పవన్, ఆరవ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థిగా బత్తిని నరేష్, 9వ వార్డులో బిఆర్ఎస్ అభ్యర్థిగా జట్టి విజయలక్ష్మి, 14 వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థిగా దురిశెట్టి హారిక నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. నామినేషన్ కేంద్రాల వద్ద ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ధర్మపురి ఎస్సై జి.మహేష్ కుమార్, బుగ్గారం ఎస్సై సతీష్, గొల్లపల్లి ఎస్సై కృష్ణ సాగర్ లు బందోబస్తు ఏర్పాటు చేశారు.

# రేషన్ డీలర్స్ అధ్యక్షుడికి సన్మానం




**చురకలు విలేకరి,మల్లాపూర్, జనవరి 29 :** మల్లాపూర్ మండల నూతన రేషన్ డీలర్స్ అధ్యక్షుడిగా ఎన్నికైన గుండంపల్లి గ్రామానికి చెందిన దప్పుల నర్సయ్యను సిరిపూర్ గ్రామ మాజీ సర్పంచ్ నల్ల బాపురెడ్డి గురువారం సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కోటగిరి ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# జాతర ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

**-పెద్దపల్లి డిసిపి బి.రాం రెడ్డి**



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జనవరి29 :** పెద్దపల్లి జిల్లాలో నడుస్తున్న సమ్మక్క సారలమ్మ జాతరలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని పెద్దపల్లి డిసిపి బి.రాంరెడ్డి గోదావరిఖని ఏసిపి మడత రమేష్ అన్నారు.ఈ మేరకు బుధవారం కమాన్‌పూర్ మండలంలోని గుండారం గ్రామంలో కొనసాగుతున్న శ్రీ సమ్మక్క సారమ్మ జాతర ప్రదేశాన్ని ఆయన పరిశీలించి అమ్మవార్లను దర్శించుకున్నారు.పెద్దపల్లి జిల్లాలో పలుచోట్ల జాతర కొనసాగుతుందని అందులో భాగంగా అన్నిచోట్ల పటిష్ట బంధవస్తు ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు.ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ వారిని గస్తీ తిరగడం జరుగుతుందని అలాగే ఎవరైనా మద్యం సేవించి గొడవలు సృష్టిస్తే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.గోదావరిఖనిలో డిస్టిక్ గాడ్ మరియు సింగరేణి పీసీ సహకారంతో బందోబస్తు నిర్వహించడం జరుగుతుందని స్పష్టం చేశారు. కాగా గుండారం గ్రామ సర్పంచ్ జంగిలి పోచాలు డీసీపీ బి.రాం రెడ్డి, గోదావరిఖని ఏసిపి మడత రమేష్, ఎస్సై కొట్టే ప్రసాద్‌లను సాదరంగా ఆహ్వానించి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జాతర కమిటీ సభ్యులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

### సామాన్యుడిలా జాతరకు వెళుతున్న

# ఎమ్మెల్యే కుటుంబ సభ్యులను అడ్డుకున్న పోలీసులు

**-ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి**



**చురకలు విలేఖరి వీణవంక జనవరి 29 :** సమ్మక్కసారలమ్మ జాతర సందర్భంగా కుటుంబ సభ్యులతో కలిసి జాతరకు వెళ్తున్న హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి కుటుంబాన్ని పోలీసులు అడ్డుకున్నారు.ఎలాంటి కారణం చెప్పకుండా జాతరకు వెళ్లనివ్వకపోవడంపై ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.తనను ఎందుకు అనుమతించడం లేదని పోలీసులను ప్రశ్నించినప్పటికీ,వారు ససేమిరా వెళ్లనివ్వకపోవడంతో కుటుంబ సభ్యులతో కలిసి ఎమ్మెల్యే రోడ్డుపైనే బైఠాయించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ "రాష్ట్రంలో ఒక ప్రజాప్రతినిధికే ఇలాంటి పరిస్థితి ఎదురైతే,సామాన్య ప్రజల పరిస్థితి ఏంటి?"అని ప్రశ్నించారు. పవిత్రమైన జాతరకు వెళ్లే తనను అడ్డుకోవాల్సిన అవసరం ఏముందని నిలదీశారు.ఇది పూర్తిగా రాజకీయ కక్షపూరిత చర్యేనని, రాష్ట్రంలో రౌడీ పాలన కొనసాగు తోందని ఆయన ధ్వజమెత్తారు. హుజురాబాద్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీకి పెరుగుతున్న ప్రజాదరణను తట్టుకోలేకనే కాంగ్రెస్ ప్రభుత్వం ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడుతోందని మండిపడ్డారు. నడి రోడ్డుపై ఒక ఆడబిడ్డను నిలబెట్టిన పాపం ఊరికే పోదని హెచ్చరించారు. ఎన్ని నిర్బంధాలు విధించినా ప్రజల పక్షాన తన పోరాటం ఆగదని,ఈ దమనకాండకు తగిన గుణపాఠం తప్పదని ప్రభుత్వంకు ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి స్పష్టం చేశారు.

# అట్టహాసంగా "గోపు" నామినేషన్



**చురకలు విలేఖరి,తిమ్మాపూర్ జనవరి 29 :** కరీంనగర్ కార్పొరేషన్ పరిధిలోని 8వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గోపు మల్లారెడ్డి గురువారం అట్టహాసంగా నామినేషన్ వేశారు. డివిజన్ ప్రజలు పార్టీ కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి నిర్వహించిన భారీ ర్యాలీ అలుగునూరు నుంచి ఎన్టీఆర్ విగ్రహం,కోతి రాంపూర్,కమాన్ చౌరస్తా మీదుగా నగరపాలక సంస్థ కార్యాలయం వరకు సాగింది.ర్యాలీ ప్రారంభ సందర్భంగా టీపీసీసీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు,మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారా యణ మాట్లాడుతూ కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్‌గెలుపు ఖాయం అన్నారు. 8వ డివిజన్ అభ్యర్థి గోపు మల్లారెడ్డిని గెలిపించుకోవడం ద్వారా ప్రజలు మార్పుకు నాంది పలుకాలని కోరారు. ఎమ్మెల్యేగా తాను ఈ గ్రామానికి ఎంతో చేశానని,ఇంకా చేయాల్సినవి కూడా ఉన్నాయని,ఆ పనులు పూర్తిచేసే పూచీ నాదేనన్నారు. కష్టకాలంలో వెన్నంటి ఉన్న అలుగునూరు ప్రజలకు ఎల్లప్పుడూ అండగా ఉండే బాధ్యత తనదేనన్నారు. ఇక నుంచి ఆ బాధ్యతను మల్లన్నకు అప్పగించాలని ఆయన ప్రజలను కోరారు.ఎమ్మెల్యే సతీమణి,అంకిత్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్స్ అధినేత డాక్టర్ కవ్వంపల్లి అనురాధ మాట్లాడుతూ కార్పొరేషన్ ఎన్నికల్లో గోపు మల్లారెడ్డిని గెలిపించుకోవడం ద్వారా అలుగునూర్ ప్రజలు తమ ఐక్యతను చాటుకోవాలని కోరారు.మల్లారెడ్డి గురించి అలుగునూరు ప్రజలకు కొత్తగా తాను చెప్పాల్సింది ఏమీ లేదని, పట్టుదలతో పనులు సాధించుకోగలిగే సత్తా మల్లారెడ్డికి ఉందని పేర్కొన్నారు. మల్లారెడ్డిని గెలిపించుకుంటే గ్రామం మరింత అభివృద్ధి పథంలో ముందుకు వెళుతుందని డాక్టర్ అనురాధ పేర్కొన్నారు.ఈ ర్యాలీలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం,ఎనిమిదవ డివిజన్ పార్టీ అధ్యక్షుడు తమ్మనవేని రమేష్ యాదవ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారు రమేష్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుధగోని లక్ష్మీనారాయణ గౌడ్,పార్టీ నాయకులు కంది లక్ష్మీనారాయణగౌడ్, కంది అశోక్ రెడ్డి,మామిడి నరేందర్ రెడ్డి,చింతం కిష్టయ్య తుమ్మనపల్లి శ్రీనివాసరావు, శ్రీగిరి రంగారావు, కుంట రాజేందర్ రెడ్డి,మామిడి అనిల్ కుమార్, కొత్త తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మాజీ జిఎంను సన్మానించిన సర్పంచ్



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జనవరి 29 :** సింగరేణి సంస్థ ఆర్జీ 3 మాజీ జిఎం సుధాకర్ రావు దంపతులను గుండారం సర్పంచ్ జంగిలి పోచాలు గురువారం ఘనంగా సన్మానించారు.ముందుగా సుధాకర్ రావు దంపతులను సాధారణంగా ఆహ్వానించారు.శ్రీ సమ్మక్క సారలమ్మ జాతరలో భాగంగా కమాన్‌పూర్ మండలంలోని గుండారంలో గత రెండు రోజులుగా కొనసాగుతున్న జాతరకు సుధాకర్‌రావు దంపతులు హాజరయ్యారు. సుధాకర్‌రావు దంప తులు శ్రీ సమ్మక్క సారలమ్మ గద్దెల వద్ద టెంకాయలు సమర్పించి అమ్మవార్ల వద్ద మొక్కులు చెల్లించుకున్నారు.ఆయన వెంట గ్రామ ఉపసర్పంచ్ రాజేందర్ ఉన్నారు.

## అలరించిన శశి 'మేజిక్'

**-ప్రశంసించిన సిర్పూర్ ఎమ్మెల్యే**



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జనవరి 29 :** ప్రముఖ మెజీషియన్ మేజిక్ శశి చేసిన అద్భుతాలు అందరిని అలరించగా ఆయనను సిర్పూర్ ఎమ్మెల్యే హరీష్ బాబు ప్రశంసించారు.కాగజ్‌నగర్ పుట్టినరోజు వేడుకల్లో మ్యాజిక్ శశి తన కళా ప్రతిభను కనబరిచారు.కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ హాజరు కాగా మ్యాజిక్ శశిని ముందు ముందు చాలా కార్యక్రమాలు చేయాలంటూ తెలంగాణ రాష్ట్ర అంతా కూడా శశి మెజీషియన్ కళా ప్రతిభను చాటి చెప్పాలంటూ ప్రశంసలతో అభినందించాడు.గతంలో ఎన్నో ప్రదర్శనలు ఇచ్చిన మేజిక్ శశి పలువురి చేత మన్ననలు పొందారు.

## ధోబిఘాట్‌ను ఉపయోగంలోకి తీసుకురండి



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జనవరి 29 :** కమాన్‌పూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని నూతల కుంట వద్ద గల ధోబిఘాట్ను ఉపయోగంలోకి తేవాలని రజక సంఘం నాయకులు కమాన్‌పూర్ సర్పంచ్ రంగు సత్య నారాయణకు వినతి పత్రం బుధవారం అందజేశారు.గత 4,5 సంవత్సరాల నుండి.. చెత్త చెదారం మరియు చికెన్ మటన్ షాప్ వాళ్ళు వ్యర్థ పదార్థాలు పారయడం జరుగుతుంది ఫంక్షన్ హాల్ వాళ్ళు తిన్న ఇస్తారకులు పడేస్తున్నారు. ఉప్పరి సంఘం వాడ డ్రైనేజీ కాలువ కూడా దోభిగాట్ భూమి లోకి కలపటం జరిగింది.. వీటి వలన దుర్వాసాన రావటం రజకుల వృత్తి చేయలేక చాలా ఇబ్బంది పడుతున్నాం వినతి పత్రంలో పేర్కొన్నారు.ఈ సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ కమాన్‌పూర్ గ్రామ సర్పంచ్ రంగు సత్యనారాయణకి వినతి ఇవ్వటం జరిగింది.ఈ కార్యక్రమంలో రజకసంఘం అధ్యక్షులు జంగపల్లి వెంకటేశం ఉపాధ్యక్షులు జంగపల్లి ఎల్లయ్య రజక సభ్యులు పాల్గొన్నారు.

## సమ్మక్క సారలమ్మను దర్శించుకున్న పరిపాటి వంశీయులు



**చురకలు విలేఖరి వీణవంక జనవరి 29 :** ప్రతి రెండేళ్ల కోసం మేడారంలో జరిగే సమ్మక్క సారలమ్మ జాతర మహా జాతర కాగా వీణవంక మండలం పోతిరెడ్డిపల్లి గ్రామంలో జాతరను పరిపాటి వంశీయులు ఆధ్వర్యంలో జరుగుతున్నాయి. గురువారం సమ్మక్క దేవత ఆగమనంతో పరిపాటి లక్ష్మారెడ్డి,పరిపాటి రవీందర్ రెడ్డి అమ్మవార్లను కొబ్బరికాయ కొట్టి దర్శించుకున్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇప్పటివరకు 48 సం.. గా సమ్మక్క సారలమ్మ జాతరను జరుపుతున్నామని తెలిపారు. అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని వారు కోరుకున్నారు. వివిధ గ్రామాల నుంచి వచ్చే భక్తులు ఎలాంటి అసౌకర్యాలు కలవకుండా అన్ని వసతులు ఏర్పాటు చేశామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ గజ్జల మొగులయ్య, పాలకవర్గం గ్రామస్తులు పాల్గొన్నారు.

# వేసవి నీటి ఎద్దడి నివారణకు ముందస్తు చర్యలు

## -ఎల్లారెడ్డిపేట మండలంలో సమన్వయ సమావేశం



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట జనవరి 29 :** రాజన్న సిరిసిల్ల జిల్లా గౌరవ కలెక్టర్‌గారి ఆదేశాల మేరకు, రాబోయే వేసవికాలంలో గ్రామ పంచాయతీలలో మంచినీటి ఎద్దడి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టేందుకు ఎల్లారెడ్డిపేట మండలంలో కీలక సమన్వయ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశం మండల ప్రజా పరిషత్ కార్యాలయం, ఎల్లారెడ్డిపేటలో నిర్వహించబడగా,గౌరవ ఎంపీడీవో జీ.సత్తయ్య,సిరిసిల్ల డివిజన్ మిషన్ భగీరథ ఇంట్రా డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పావని,సిరిసిల్ల గ్రిడ్ డివిజన్ మిషన్ భగీరథ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రాము,మండల పంచాయతీ అధికారి జోగం రాజు, మిషన్ భగీరథ సహాయక ఇంజనీర్ సంతోష్26 గ్రామ పంచాయతీల సర్పంచులు పంచాయతీ కార్యదర్శులు మిషన్ భగీరథ పంపు డ్రైవర్లు ఈ సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, తేదీ 01.02.2026 నుండి 20.02.2026 వరకు మండలంలోని ప్రతి గ్రామ పంచాయతీలో ఎం. పి. ఓ & మిషన్ భగీరథసహాయఇంజనీరులు, పంచాయతీ కార్యదర్శులు, పంపు డ్రైవర్ కమిటీ సభ్యులతో కలిసి గ్రామ పంచాయతీ వారీగా పర్యటనలు నిర్వహించి,వేసవికాలంలో ఎదురయ్యే మంచినీటి ఎద్దడి సమస్యలను ముందుగానే గుర్తించి, సమగ్ర యాక్షన్ ప్లాన్ రూపొందించి జిల్లా కలెక్టర్ గారికి సమర్పించనున్నట్లు తెలిపారు. వేసవి కాలంలో ప్రజలకు నిరంతరంగా తాగునీటి సరఫరా అందించాలంటే సర్పంచులు,పంచాయతీ కార్యదర్శులు, మిషన్ భగీరథ సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని గౌరవ ఎంపీడీవో జీ. సత్తయ్య ఈ సందర్భంగా సూచించారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా వేసవి ముందస్తు ప్రణాళికలతో జిల్లా యంత్రాంగం కట్టుదిట్టంగా పని చేస్తున్నదని అధికారులు ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

# రాగట్లపల్లె గ్రామపంచాయితీ కార్యాలయంలో ఉచిత వైద్య శిబిరం



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట జనవరి 29 :** ఓమౌజయ శ్రీశ్రీశ్రీ పరమ పూజ్య మహ ప్రేమవతార ములాధిపర స్వయంభూ ఆది పరబ్రహ్మ జై మహావిభో శ్రీ వారి దివ్య ఆశీస్సులతో గురువారం ఎల్లారెడ్డిపేట ముడలం రాగట్లపల్లె గ్రామపంచాయితీ కార్యాలయంలో ఉదయం 8 నుండి 1వరకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించినారు,హైదరాబాద్‌కు చెందిన డా.లక్ష్మీకాంతం వైద్య పరీక్షలు నిర్వహించినారు 120మందికి ఉచితంగా మందులు పంపిణీ చేసినారు.సర్పంచు లస్మయ్య వార్డు మెంబర్లు ఓమౌజయా ప్రజ్ఞాన క్షేత్రం నుండి పరార్తోమౌజయులు సిద్ద భక్తోమౌజయులు పాల్గొన్నారు.

# ఒక వైపు ప్రజాసేవ.. మరో వైపు వ్యవసాయం..

## -బిజీ బిజీగా ఉపసర్పంచ్



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట జనవరి 29 :** ఒకవైపు రాజకీయంలో ప్రజా సేవ చేస్తూ..మరోవైపు రైతు కుటుంబంలో పుట్టి వృత్తి ధర్మంగా వ్యవసాయం చేస్తూ పలువురికి ఆదర్శం గా నిలుస్తున్నారు,,,,,ఉప సర్పంచ్ బంధారపు బాల్రెడ్డి.. ఎల్లారెడ్డిపేట మేజర్ గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్ గా ఇటీవల ఎన్నికైన తరువాత ప్రజాక్షేత్రంలో ఉంటూ నిత్యం ప్రజల అవసరాలకు అనుగుణంగా పనులు చేపడుతుండు,,,,అంతే స్థాయిలో తన వృత్తిని మరువకుండా తనకున్న వ్యవసాయ క్షేత్రంలో పంట పొలానికి మందును పంపు మోటార్‌తో పిచికారి చేస్తుండు..పొలం పనుల అనంతరం గ్రామపంచాయతీలో బిజీ బిజీగాశ సమస్యల పట్ల చురుకుగా వ్యవహరి స్తుండు..కొద్దిసేపటి క్రితం గిద్ద చెరువు సమీపంలో ఉన్న స్మశాన వాటిక దారికి ఇరువైపులా వేపుగా ముళ్ళ పొదలు పెరిగి రోడ్డుకు అడ్డుగా ఉండి గ్రామస్తులు ఇబ్బంది పడుతూ ఉండడం తో వాటిని తొలగించాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేయగా వారి విజ్ఞప్తి మేరకు గురువారం జెసిబి సహాయంతో రోడ్డుకు ఇరువైపులా ఉన్న ముళ్ళ పొదలను తొలగించి పలువురితో బాల్ రెడ్డి సభాష్ అనిపించుకున్నారు.



# ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడిని పరామర్శించిన రాష్ట్ర కాంగ్రెస్‌పార్టీ నాయకులు గాంధీ రావు



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట జనవరి 29 :** గంభీరావుపేట మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎస్ఎస్ కేబుల్ టీవీ న్యూస్ విలేకరి అబ్దుల్ రహీంను కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొండూరి గాంధీరావు గురువారం పరామర్శించారు. ఇటీవల రహీంతల్లి మృతి చెందారు. ఈ విషయం తెలుసుకొని తన ఇంటికి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొండూరి గాంధీ రావు,బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పరస హనుమాన్లు వచ్చి ప్రగాఢ సంతాపం తెలిపారు. అబ్దుల్ రహీం కుటుంబ సభ్యులకు తన సానుభూతిని తెలియజేశారు .వారి ఆత్మకు శాంతి చేకూర్చాలని,కుటుంబానికి మనిదైర్యం కల్పించారు.

## ఘనంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు

# సంగీతం శ్రీనివాస్ జన్మదిన వేడుకలు



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట జనవరి 29 :** ఎల్లారెడ్డి పేట మండలం రాచర్ల గొల్లపల్లి లో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు శ్రీ సంగీతం శ్రీనివాస్ జన్మదిన వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు సాహెబ్ మాట్లాడుతూ ఆయన ఎన్ ఎస్ యు ఐ నుండి సామాన్య కార్యకర్తగా ఎదిగి 35 సంవత్సరాల కాంగ్రెస్ పార్టీ లో క్రియాశీలగా పనిచేశారన్నారు. గతంలో దివంగనేత వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆయన సిన్సియారిటీని మెచ్చుకొని సిరిసిల్ల మార్కెట్ కమిటీ చైర్మన్ గా టీపీసీసీ నుండి ఎన్నో పదవులు ఇప్పించాడని ఆయన గుర్తు చేశారు, ఇప్పుడు రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షునిగా కాంగ్రెస్ పార్టీ ఆయన సేవలను గుర్తించి జిల్లా అధ్యక్ష పదవిని తెలంగాణ ఇన్చార్జ్ మేడం మీనాక్షి నటరాజన్ పిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ మన ప్రియతమ ముఖ్యమంత్రివర్యులు ఏనుగుల రేవంత్ రెడ్డి జిల్లా మంత్రులు శ్రీధర్ బాబు పొన్నం ప్రభాకర్ వేములవాడ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ప్ ఆది శ్రీనివాస్ రాష్ట్ర వాక్ఫ్ బోర్డ్ చెర్మన్ సయ్యద్ అజమతుల్లా హుస్సేని కృషితో జిల్లా అధ్యక్ష పదవి వరించిందని అన్నారు జిల్లా కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు సంతోషం వ్యక్తం చేసుకుంటూ రాష్ట్ర జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలిపారన్నారు అలాగే శ్రీనివాస్ మంచి ఆరోగ్యంతో నిండు నూరేళ్లు జీవించి ఇంకెన్నో పదవులు శాసించి రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రజలకు సేవలు అందించాలని వారు కోరారు, ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ సెల్ ఉపాధ్యక్షులు మర్రి శ్రీనివాస్ రెడ్డి జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎస్.కె సాహెబ్ జిల్లా కార్యదర్శి వంగా గిరిధర్ రెడ్డి సీనియర్ నాయకులు గోగూరి శ్రీనివాసరెడ్డి గుర్రపు రాములు మార్కెట్ కమిటీ డైరెక్టర్ మర్రి నారాయణరెడ్డి మాజీ సర్పంచ్ ముక్క శంకర్ గుర్రాల సత్తిరెడ్డి దాసరి శ్రీనివాస్ అందే ఎల్లయ్య అందే బాబయ్య సోషల్ మీడియా ఇలియాస్ బాబా పెండాల శంకర్ రెడ్డి పందిళ్ళ శ్రీనివాస్. తదితరులు పాల్గొన్నారు.

# గులాబీ పార్టీలోకి శ్యామల - హరి ప్రసాద్



## -ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి సమక్షంలో చేరిక

**చురకలు ప్రతినిధి, హుజురాబాద్, జనవరి 29 :** హుజురాబాద్ పట్టణానికి చెందిన ఫోటోగ్రాఫర్ల అధ్యక్షుడు తలకొక్కుల హరిప్రసాద్, అయన సతీమణి శ్యామల గురువారం ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి సమక్షంలో బి ఆర్ ఎస్ పార్టీలో చేరారు. ఆయనతో పాటు పలువురు బి ఆర్ ఎస్ లో చేరారు. వీరి చేరికతో 22 వ వార్డులో బి ఆర్ ఎస్ బలోపేతం అవుతుందని, హుజురాబాద్ మున్సిపాలిటీలో మెజారిటీ వార్డులు బి ఆర్ ఎస్ గెలుస్తుందని కౌశిక్ జోస్యం చెప్పారు. నాయకులు కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేసి పార్టీ విజయం కోసం కృషి చేయాలని అయన కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఎన్నికల ఇంచార్జి పన్యాల భూపతిరెడ్డి, ఎస్సి కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు కొలిపాక శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షుడు సంగెం ఐలయ్య, సీనియర్ నాయకులు పోరెడ్డి శంతన్ రెడ్డి, కట్కూరి మల్లారెడ్డి, చందాగాంధి, వర్దినిని రవీందర్ రావు, బొల్లు శ్రీనివాస్, ఆడెపు అనురాగ్, రాజు, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల నియమావళి పక్కాగా అమలు చేయాలి

**-జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్**



**చురకలు ప్రతినిధి, కోరుట్ల / మెట్ పల్లి, జనవరి 29 :** ఎన్నికల నియమవళి పక్కాగా అమలు చేయాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్ అన్నారు.కోరుట్ల, మెట్ పల్లి మున్సిపాలిటీల్లో జరుగుతున్న నామినేషన్ల ప్రక్రియను జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి.రాజగౌడ్ గురువారం పరిశీలించారు.ఈ సందర్భంగా నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ సజావుగా, పారదర్శకంగా జరుగుతున్న నామినేషన్ ప్రక్రియను స్వయంగా పరిశీలించారు. నామినేషన్లు దాఖలు చేసేందుకు వచ్చిన అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు.నామినేషన్ కేంద్రాల వద్ద అన్నిరకాల ఫామ్స్ అందుబాటులో ఉండేలా చూసు కోవాలని ప్రతి నామినేషన్ కేంద్రం వద్ద హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని కోరారు.అలాగే ఎన్నికల నిబంధనలను ఖచ్చితంగా అమలు చేయాలని, శాంతి యుత వాతావరణంలో నామినేషన్ల ప్రక్రియ సజావుగా జరిగేలా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల మున్సిపల్ కమిషనర్ రవీందర్, మెట్పల్లి మున్సిపల్ కమిషనర్ మోహన్, కోరుట్ల ఎమ్మార్వో కృష్ణ చైతన్య, రిట ర్నింగ్ అధికారులు, ఎన్నికల సిబ్బంది, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# నామినేషన్ కేంద్రాలను పరిశీలించిన ఎన్నికల వ్యయ పరిశీలకులు



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జనవరి 29 :** రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో జగిత్యాల జిల్లాకు నియమితులైన ఎన్నికల వ్యయ పరిశీలకులు డి. శ్రీనివాస్ ధర్మపురి, జగిత్యాల మున్సిపాలిటీలలో జరుగుతున్న నామినేషన్ల సరళిని గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎన్నికల వ్యయ పరిశీలకులు డి. శ్రీనివాస్ మాట్లాడుతూ ఎన్నికల విధుల్లో పాల్గొనే అధికారులు అందరు ఎన్నికల నియమావళి మేరకు విధులు నిర్వర్తించాలని, అన్ని పత్రాలు నింపడం, సరైనా ధ్రువీకరణ పత్రాలు వంటివి రిటర్నింగ్ అధికారులు క్షుణ్ణంగా పరిశీలంచాలని రిటర్నింగ్ అధికారులకు సూచించారు. పోటీ చేసే అభ్యర్థులు నిర్దేశించిన వ్యయ పరిమితి మేరకు ఖర్చులు చేయాలని అందుకు ప్రత్యేక బ్యాంక్ ఖాతా తీసుకోవాలని ఖర్చులు చేసిన మేరకు బిల్లులు సమర్పించాలని, పార్టీ పరంగా చేసే వ్యయం, పార్టీ తరుపున పోటీ చేసే అభ్యర్థి వ్యయం లను అన్నింటిని నమోదు చేయాలని సహాయ ఎన్నికల వ్యయ పరిశీలకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో నోడల్ అధికారి శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ కమిషనర్లు, తహసీల్దార్లు, సహాయ ఎన్నికల వ్యయ పరిశీలకులు, రిటర్నింగ్ అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు

# సంగీతం శ్రీనివాస్ జన్మదిన వేడుకలు



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట జనవరి 29 :**

ఎల్లారెడ్డిపేట మండలం కేంద్రంలోని శ్రీ మహాత్మా గాంధీ విగ్రహం వద్ద జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ జన్మదిన వేడుకల సందర్భంగా కేక్ కట్ చేసి ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో గురువారం రాత్రి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా జరుపుకున్నారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుర్రపు రాములు మిరియాల్ కర్ రాజేష్ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు జరిగాయి.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు గుర్రపు రాములు, బండారి బాల్రెడ్డి,శనిగరపు బాలరాజులు మాట్లాడుతూ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు సంగీతం శ్రీనివాస్ సామన్య కార్యకర్తగా పనిచేసి పట్టణ అధ్యక్షుడిగా జిల్లా రాష్ట్రస్థాయి నాయకునిగా వివిధ హోదాల్లో అంచలంచెలుగా ఎదిగి పనిచేశారని ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి తన హాయంలో ఆయన పనితనాన్ని గుర్తించి సిరిసిల్ల ఏఎంసి చైర్మన్‌గా పదవి బాధ్యతలు అప్పగించారన్నారు.ప్రస్తుతం రాష్ట్ర వ్యవహారాల కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి నటరాజన్ గారు సీనీయర్‌గా గుర్తించి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షు నిగా శీనన్నకు బాధ్యతలు ఇచ్చారని ఇంకా ఆయన అంచ లంచేలుగా ఎదిగి సిరిసిల్ల ప్రాంత ప్రజలకు సేవ చేస్తూ ఆరోగ్యంగా అష్ట ఐశ్వర్యాలతో ఉండా లని ఆ భగవంతుని వారు కోరారు.ఈ సందర్భంగా కార్యకర్తలు స్వీట్లు పంచు కున్నారు.ఈ కార్యక్రమంలో ఏఎంసి వైస్ ప్రెసిడెంట్ గుండాడి రాంరెడ్డి పట్టణ మైనార్టీ అధ్యక్షులు నవాబ్,వార్డు సభ్యులు అంతేర్పుల గోపాల్,మాజీ వార్డు సభ్యులు పందిర్ల శ్రీనివాస్ గౌడ్, నాయకులు గంట బుచ్చాగౌడ్, గోళిపెళ్ళి ప్రాథాఫ్ రెడ్డి, మీరియాల్ కర్ చంద్,శంకర్ రమేష్ గౌడ్,బురక ధర్మేం దర్ ఎల్లం,గోపాల్ పాల్గోని శీనన్న జన్మదిన వేడుకలు జరుపుకున్నారు.

# హుజూరాబాద్‌లో కాంగ్రెస్లో పలువురు చేరిక



**చురకలు ప్రతినిధి హుజూరాబాద్ జనవరి 29 :** హుజురాబాద్ పట్టణానికి చెందిన వ్యాపారవేత్త జున్నోజు భాస్కర్, లవన్, శ్రీనివాస్ గురువారం కాంగ్రెస్లో చేరారు.కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి వొడితల ప్రణవ్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానిం చారు.అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతూ ప్రజలకు దగ్గరయిందనీ, సంక్షేమాన్ని,అభివృద్ధిని కాంక్షించే కాంగ్రెస్ పార్టీకి ప్రజలు మద్దతుగా నిలుస్తారని అన్నారు.పదేళ్లుగా అభివృద్ధికి నోచుకోని మున్సిపాలిటీలు ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంలో అభివృద్ధి జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు మేకల తిరుపతి, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గూడూరి రాజేశ్వరి-స్వామి రెడ్డి, సీనియర్ నాయకులు, మాజీ కౌన్సిలర్ తోట రాజేంద్ర ప్రసాద్ పాల్గొన్నారు.

## యువ వైద్యురాలు రోస్లిన్ జ్ఞాపకార్థం కూడిక



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట జనవరి 29 :** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రానికి చెందిన యువ వైద్యురాలు రోస్లిన్ గుండెపోటుకు గురై మృతి చెందిన విషయం పాటకులకు తెలిసిందే తన కుటుంబ సభ్యులు జ్ఞాపకార్థం కూడిక కార్యక్రమం ఆత్మీయుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసి డాక్టర్ రోస్లీన్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో పాస్టర్ ప్రేమ్ కుమార్,సముద్ర లింగాపురం సర్పంచ్ మోతే రాజిరెడ్డి,లింగాల రాజు,జర్నలిస్టు శ్యామంతు అనిల్ కుమార్‌తో పాటు క్రిస్టియన్స్,గ్రామస్తులు పాల్గొన్నారు.

## అగ్రహారం పాలిటెక్నిక్ కళాశాలలో నేటి నుండి టైప్ రైటింగ్ పరీక్షలు



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట జనవరి 29 :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఆరు నెలలకు రాష్ట్ర టెక్నికల్ బోర్డు ద్వారా నిర్వహించే టైప్ రైటింగ్ పరీక్షలు శుక్రవారం, శనివారం అగ్రహారం పాలిటెక్నిక్ కళాశాలలో ఇన్చార్జి ప్రిన్సిపాల్ ప్రభాకర్ చారి పర్యవేక్షణలో జరుగుతాయని ఆదర్శ టైప్ రైటింగ్ ఇన్స్టిట్యూట్ ప్రిన్సిపాల్ మజీద్ గురువారం తెలిపారు. ఇంగ్లీష్, తెలుగు లోయర్, హయ్యర్ గ్రేడ్‌లు ఉదయం 8గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు బ్యాచ్‌ల వారీగా రెండు రోజులు జరుగుతాయన్నారు.పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు హాల్ టికెట్, స్కేల్, పెన్ను, ఒరిజినల్ ఆధార్ కార్డు వెంట తీసుకుని పరీక్ష కేంద్రానికి తమ బ్యాచ్ సమయం కన్నా గంట ముందు హాజరుకావాలని ప్రిన్సిపాల్ మజీద్ తెలిపారు.

## విచారణల పేరుతో కాంగ్రెస్ కక్షసాధింపు రాజకీయాలు

**-ఎమ్మెల్సీ ఎల్.రమణ**



**చురకలు విలేఖరి,జగిత్యాల, జనవరి,29 :** తెలంగాణ ఉద్యమ సారధి, అలుపెరుగని పోరాట యోధుడు కె. చంద్రశేఖర్ రావు (కేసీఆర్) పై కాంగ్రెస్ ప్రభుత్వం విచారణల పేరుతో నోటీసులు జారీ చేయడం అత్యంత హేయమైన చర్య అని ఎమ్మెల్సీ ఎల్. రమణ. ఇది కేవలం రాజకీయ కక్షసాధింపు మాత్రమే అని రమణ పేర్కొన్నారు.అబద్ధాల పునాదులపై కాంగ్రెస్ పాలన అడ్డగోలు హామీలు, అబద్ధపు వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, ఏడాది కాలంలోనే ప్రజల నమ్మకాన్ని కోల్పోయిందని, ఇచ్చిన హామీలను అమలు చేయలేక, తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికే ప్రజల దృష్టిని మళ్లించేందుకు ఇలాంటి “నోటీసుల డ్రామా“ ఆడుతోందన్నారు.మొక్కవోని సంకల్పంతో చావు నోట్లో తలపెట్టి.. “కేసీఆర్ సచ్చుడో తెలంగాణ వచ్చుడో“ అన్న నినాదంతో ప్రాణాలకు తెగించి తెలంగాణను సాధించిన మహానాయకుడు కేసీఆర్. పదేళ్ల పాలనలో మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, రైతుబంధు, దళితబంధు వంటి పథకాలతో రాష్ట్రాన్ని దేశానికే రోల్ మోడల్‌గా నిలబెట్టిన ఘనత ఆయనదన్నారు.అభివృద్ధిలో కేసీఆర్ గారి వేగాన్ని అందుకోలేక, ఇప్పుడు విచారణల పేరుతో ఆయన్ని వేధించడం ప్రతీకార రాజకీయాలకు పరాకాష్ట అన్నారు.ఇది న్యాయబద్ధమైన విచారణ కాదు, కేవలం రాజకీయ దురుద్దేశంతో కూడిన దాడి. తెలంగాణ ఆత్మగౌరవాన్ని, ఉద్యమ చరిత్రను నోటీసులతో చెరిపేయలేరన్నారు.కేసీఆర్ గారు తెలంగాణ ప్రజల గుండెల్లో ఉన్నారు, ఇలాంటి కుట్రలను ప్రజలు గమనిస్తున్నారని, తగిన సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి గుణపాఠం తప్పదని రమణ అన్నారు.“తెలంగాణ చరిత్రను విచారణలతో మార్చలేరు.ప్రజల తీర్పుతోనే చరిత్ర రాయబడుతుందని,బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు,నాయకులు కేసీఆర్ వెంటే ఉంటారు.ప్రజల పక్షాన ఈ అన్యాయ పాలనపై మా పోరాటం ఆగదని అన్నారు.

# "శ్రీమత్స్య గిరీంద్ర" కల్యాణోత్సవానికి తరలిన భక్తజనం

### -అంగరంగ వైభవంగా కళ్యాణం

**(కోరెం సుధాకర్ రెడ్డి, చురకలు ప్రతినిధి, హుజురాబాద్)**

శంకరపట్నం మండలం కొత్తగట్టు లోని శ్రీ మత్స్య గిరీంద్రస్వామి దేవాలయంలో స్వామి వారి కల్యాణోత్సవం గురువారం అంగరంగ వైభవంగా జరిగింది.కొత్తగట్టుతో పాటు పరిసర గ్రామాల నుండి పెద్ద ఎత్తున భక్తులు కల్యాణోత్సవానికి తరలివచ్చారు. ఆలయ అర్చకులు శేషం మురళిధరా చార్యులు బృందం వేద మంత్రాల పఠనం మధ్య శాస్త్రోక్తంగా కల్యాణోత్సవం నిర్వహించారు.శ్రీ మత్స్య గిరీంద్రుని,భూదేవి,నీలాదేవి ఉత్సవ మూర్తులకు సుందరంగా అలంకరణలు చేసారు.ఆలయ ధర్మకర్తలు స్వామివారికి ముత్యాల తలంబ్రాలు,పట్టు వస్త్రాలు సమర్పించారు.కల్యాణ వేదికను ఆకట్టుకునేవిధంగా తీర్చిదిద్దారు.



వేదపండితుల వ్యాఖ్యానం భక్తులను కట్టిపడేసింది.వివాహ మంత్ర అర్థాలను చెప్తూ కల్యాణ ఘట్టాలను నిర్వహించారు.భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేసారు.పెద్ద ఎత్తున వచ్చిన భక్తులతో దేవాలయం కిటకిటలాడింది. కల్యాణోత్సవాన్ని ఆద్యంతం మైమరచి భక్తులు వీక్షించారు.కల్యాణోత్సవానికి హాజరైన భక్తులు మత్స్యగిరీంద్రుడ్ని దర్శించుకున్నారు.కోనేరులో భక్తులు స్నానమాచరించారు.గుట్టపై ఏర్పాటు చేసిన అతిపెద్ద విగ్రహం వద్ద భక్తులు ఫోటోలు దిగారు.పోలీసులు బందోబస్తు పర్యవేక్షించారు.వాలంటీర్లు సేవలందించారు.అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈవో సుధాకర్, దేవాలయ డైరెక్టర్లు మొక్కిరాల లక్ష్మణ్ రావు, ఎడ్ల తిరుపతి, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు తాడిచెర్ల తిరుపతి, రామగిరి తిరుమల, మీస రవీందర్,అర్చకుల శేషం మురళిధరాచార్యులు, తాత్కాలిక ఉద్యోగి పప్పు అనిల్ తదితరులు పాల్గొన్నారు.



# అపర అన్నవరం...మరో శబరిమల

### -నేడు సత్యనారాయణ స్వామి కల్యాణం బ్రహ్మోత్సవాలు




**రామ కిష్టయ్య సంగన భట్ల... 9440595494**

"శ్రీ రత్నగిరీశాయ గౌతమీ తీరవాసినే, ఆదినారాయణాయ శ్రీసత్య దేవాయ మంగళమ్", తెలంగాణ ప్రాంతంలోనే అరుదైనదై, పవిత్ర గోదావరి నదీ తీరాన గుట్టపై వెలసి, సుప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ధర్మపురికి 11కిలో మీటర్ల దూరాన మంచిర్యా ల జిల్లా సరిహద్దున దండేపెల్లి మండలం గూడెం వద్ద భక్తుల పాలిటి వరదునిగా వాసి కెక్కిన సర్వజన బాంధవుడైన గూడెం రమా సహిత సత్యనారాయణ స్వామి బ్రహ్మోత్సవాలలో శుక్రవారం అత్యంత కళ్యాణ మహోత్సవాలు వైభవంగా జరుగనున్నాయి. బ్రహ్మోత్సవాల నిర్వహణకై దేవస్థానం వ్యవస్థాపక కుటుంబ సభ్యులు, అర్చకులు, పునరుద్ధరణ కమిటీ బాధ్యులు, కార్యనిర్వహణాధికారి సంకటాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో కార్యక్రమాల నిర్వహణకై తగు ఏర్పాట్లు గావిస్తున్నారు.గోదావరి తీరాన ఒక గుట్టపై సత్యనారాయణ స్వామి, అదే ప్రాంతంలో పక్కన ఎత్తైన ప్రదేశంలో అయ్యప్ప స్వామి వెలసి, తెలంగా ణలో అపర అన్నవరంగా,మరో శబరిమలైగా పెరెన్నికగన్న గూడెం గుట్ట విశేష ప్రాధాన్యత కలిగి ఉంది.ఈ దేవస్థానంలో బ్రహ్మోత్సవాలలో భాగంగా ఉదయం 11.10గంటల నుండి నిత్యవిధి, ప్రబోధిక ఆరగింపు, తీర్థ ప్రసాద గోష్ఠి, విశ్వక్సేనారాధన, దీక్షా



కంకణ ధారణ తదితర సాంప్రదాయ వేదోక్త కార్యక్రమాలతోపాటు వారం రోజులపాటు 24గంటలు అహోరాత్రాలు భజన కార్యక్ర మాలు నిర్వహించనున్నారు.జనవరి 30న ద్వాదశి శుక్ర వారం నాడు వాసుదేవ పుణ్యాహ వాచనం,విశ్వక్సేనారాధన, రుత్విగ్వరణం,అంకు రార్పణ, ధ్వజారోహణం, వటాధివాసం, సాయంత్రం సామూహిక కుంకు మార్చనలు,గోధూళి మహూర్తంలో స్వామివారి కళ్యాణం,31న త్రయోదశి శని వారం ఉదయం 8గంటల నుండి స్థాళిపాకం,పంచసూక్త హవనాలు,బలి హరణం, ఫిబ్రవరి1న పౌర్ణమి సందర్భంగా నిత్య విధి హోమం, ప్రబోధిక ఆరగింపు, తీర్థ ప్రసాద వితరణలు, జయాది హోమాలు, శాంతి హోమం, మధ్యాహ్నం 1.00 గంటకు పూర్ణాహుతి, బలిహరణం, సాయంత్రం 6గం.కు స్వామి వారి సేవా ఉత్సవం,2న పాడ్యమి సోమ వారం నాడు ఉదయా త్పూర్వం రథోత్సవం,10గంటలకు సప్తాహ భజన సమాప్తి,రాత్రి 7గంటలకు ఏకాంతోత్సవం తదితర ముఖ్య కార్యక్రమాలను నిర్వహిస్తు న్నామని, భక్తులకు వలసిన అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని దేవస్థానం కార్యనిర్వహణాధికారి శ్రీనివాస్ వివరించారు. స్వామివారి కళ్యాణంలో పాల్గొనే భక్తులు 500 రూపాయలు ఫిబ్రవరి 21లోగా చెల్లించాలని, అట్టివారికి ఉత్తరీయం 2కణుముల శేష వస్త్రములు, కళ్యాణ లడ్డూ ప్రసాదాదులు అందజేయ బడునని వివరించారు. పెద్దపెల్లి ఎంపీ గడ్డం వంశీ కృష్ణ, మంచిర్యాల శాసనసభ్యుడు ప్రేమ్ సాగర్ రావు ఉత్సవ ఆహ్వానితులుగా పాల్గొంటారని,కళ్యాణంలో భాగస్వాములయ్యే భక్తులందరికి భోజన వసతి కల్పిస్తున్నామని, అన్నదానానికి దాతలకు అవకాశం కల్పిస్తు న్నామని ఈ ఓ శ్రీనివాస్ వివరించారు.

# రెండవ రోజు 92 నామినేషన్లు



**చురకలు విలేకరి,మెట్‌పల్లి,జనవరి 29 :** మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియలో భాగంగా గురువారం మెట్పల్లి మున్సిపల్‌లో 92 నామినేషన్లు దాఖలై నట్లు అధికారులు తెలిపారు. కాగా బిజెపి నుండి 23,కాంగ్రెస్ నుండి 37, బిఆర్ఎస్ నుండి 18,ఆప్ నుండి 3,ఏఐఎంఐఎం నుండి 4,స్వతంత్ర అభ్యర్థి 1,ఇతర పార్టీల నుండి 1నామినేషన్ దాఖలైంది.నామినేషన్ల కేంద్రంలో నామినేషన్లు వేసే అభ్యర్థు లకు ఏలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశామని మెట్‌పల్లి మున్సిపల్ కమిషనర్ టి.మోహన్ తెలిపారు.

# సజావుగా సాగుతున్న నామినేషన్ల ప్రక్రియ



### -కలెక్టర్ కోయ శ్రీ హర్ష
### -రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను పరిశీలించిన జిల్లా కలెక్టర్

**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ (రామగుండం) జనవరి 29 :** పురపాలక ఎన్నికలకు సంబంధించి నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ జిల్లాలో సజావుగా కొనసాగుతుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు. గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రామగుండం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ముబారక్ నగర్, సప్తగిరి కాలనీలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన నామినేషన్ స్వీకరణ కేంద్రాలను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అరుణశ్రీతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేసి మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను పరిశీలించారు.జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ,రామగుండం నగరపాలక సంస్థ పరిధిలో ఉన్న 60డివిజన్‌లకు సంబంధించి నామినేషన్ల స్వీకరణ కోసం రామగుండంలో 8 కేంద్రాలను ఏర్పాటు చేశామని,పురపాలక ఎన్నికల నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ సజావుగా జరుగుతున్నట్లు కలెక్టర్ తెలిపారు. జనవరి 30 వరకు నామినేషన్లను స్వీకరిస్తామని,జనవరి 31న నామినేషన్ల పరిశీలన పూర్తి చేసి సరిగ్గా నామినేషన్ దాఖలు చేసిన అభ్యర్థుల జాబితాను ప్రకటిస్తామని తెలిపారు. నామినేషన్ తిరస్కరించిన అభ్యర్థులు ఫిబ్రవరి 1న సాయంత్రం 5గంటల వరకు అప్పీల్ చేసుకునే అవకాశం ఉందని, సదరు అప్పీల్స్ ను ఫిబ్రవరి 2న పరిష్కరిస్తామని, ఫిబ్రవరి 3 మధ్యాహ్నం 3గంటల వరకు నామినేషన్ల ఉపసంహరణ గడువు ఉంటుందని,ఫిబ్రవరి 3 సాయంత్రం పోటీ చేసే అభ్యర్థుల జాబితా ప్రకటిస్తామని కలెక్టర్ తెలిపారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నేడు కమాన్‌పూర్‌లో పౌర హక్కుల దినోత్సవం



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్, జనవరి 29 :** మండల కేంద్రంలో (కమాన్ పూర్ గ్రామ పంచాయతీ పరిధిలో) శుక్రవారం ఉదయం 10:00 గంటలకు పౌర హక్కుల దినోత్సవం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది అని తహసిల్దార్ ముస్త్యాల వాసంతి ఒక ప్రకటనలో పేర్కొన్నారు.గ్రామంలో రెండు గ్లాసుల పద్ధతి ఆలయాల ప్రవేశం లేకపోవడం లాంటి అంశాలపై సమావేశంలో అధికారులు సమీక్షించనున్నారు. వివిధ సమస్యలను కూడా అధికారులు అడిగి తెలుసుకున్నారు. దీనికిగాను వివిధ అధికారులతో పాటు అంబేద్కర్ సంఘ నాయకులు హాజరుకావాలని కోరారు.